# మాయ హార

"ఇంకా ఏమైనా అనుకున్నా, ఆ రాధాకృష్ణమూర్తి మాత్రంగా నా పిరకం."—

"వాళ్ల భుర్యమాట, ఇంకోడు తనకన్న బాగా పాడితే సహించలేడు."....

"ఎట్లా తెలుసా? అడిగి తనుకోవాలా ఏమిటి? ఈ రెండు నెల్లలోనూ ఒకసారి మాట వరసకైనా నన్ను పాడమని అడగలేదు. తన మాదిరిగా అంత్రా పైగళ్ళు రాకపోవచ్చుగాక, అంతో ఇంతో పాడాను గదా!—

"లేక, నా పాట విని తనపెళ్లాం మోహిస్తుందని భయమో!....నాకు తెలియకున్నా? వాళ్ల అనుమానం మనిషి."

"ఈ రెండు నెల్ల నుంచి నేను రోజూ వెళ్ళి చూస్తూనే ఉన్నాగా నాటకమంతా?"....

"పనిపిల్లలు యిద్దరు .... రోజూ నేను బయల్దేర తీసేదాకా కాఫీపొట్టలుకు లేవడు. అప్పుడైనా ఏదో వంక చెబుతాడు. పదిన్నర అయింది, భోజనంవేళ అయింది, ఇప్పుడేం కాఫీపోట్లు అంటాడు. రావలిస్తే కాఫీ ఇంట్లో పెట్టిస్తానంటాడు, తీరా వచ్చినాక మహామోహానికి విల్లు తను తీసుకుని తర్పస్తాడు—ఏడుస్తూనూ." అన్నాడు నా మిత్రుడు."

"కాఫీ పోట్టలకు పిలుచుకుపోయ్యేవాడు తర్పిచ్చుకోక తప్పుతుందా? ఏడుస్తూ అయినా ఇచ్చుకోవలసిందే." అన్నా.

నా మిత్రుడు నాకేసి కొంచెం వింతగా చూసి ఏదో అనబోయి నోరు తెరిచి మళ్ళీ మూశాడు.

"రెండునెల్లనించీ రోజూ ఇదే వరసా?" అని అడిగా.

రెండు నెల్లనించి రోజూ ఇదే వరస!" అన్నాడు. నా అమూల్య మిత్రుడు.

# దేవుడున్నాడు

నా మిత్రుడికి భగవంతుడిలో విశ్వాసం జాస్తి. ఎందువేతనంటే భగవంతుడు నా మిత్రుణ్ణి కని పెట్టుకునే ఉన్నాడు.

పృథ్విలో ఇతర మానవమాత్రులు తను అవివేకంవల్ల కష్టాలపాలవుతారు. మోసంవల్ల పైకి వస్తుంటారు. నా మిత్రుడి విషయంలో అట్లాకాదు—అతను స్వార్థకాలపు సుహృద్భావం సంపాదిస్తాడు; అతడికి కష్టాలు కలిగినప్పుడల్లా అది భగవంతుడి పరీక్ష. సుఖాలు కలిగినప్పుడల్లా భగవంతుడి అనుగ్రహం.

బ్రహ్మాండంలో భగవంతుడు కనిపెట్టి ఉండవలసినదంతా ఉంది, సూర్యచంద్రులున్నారు, నక్షత్రాలున్నాయి, అంగారకులున్నాయి. సింహాలున్నాయి, కాని వీటన్నిటిని ఒక ఎత్తుగానూ నా మిత్రుణ్ణి ఒక ఎత్తుగానూ చూస్తాడు భగవంతుడు.

గ్రహాలుకూడా నా మిత్రుణ్ణి కనిపెట్టే ఉన్నాయి.

తెలివితక్కువ నా మిత్రుడి. ఈ పని ఎందుకు చేశావు, ఈ పని ఎందుకు చేశావు అని తన్ను వదలరు. పిచ్చివాళ్లు! గ్రహాలు అతనిచేత ఆయా పనులు చేయిస్తూ ఉంటాయి. నా మిత్రుడు నిమిత్త మాత్రుడు....

ఒకరోజు నా మిత్రుడి పర్సు బస్సులో కొట్టేశారు. బుద్ధితో శక్యంకాని దొంగ వాడి అపారతనం కలిగింది నా మిత్రుడికి.

"మాకాపీడాయ్, ఎంత పని జరిగిందో! పొద్దున్నే లేచి ఎవడి మొహం చూశానో. నా పర్సు కొట్టేశారు," అన్నాడు నా మిత్రుడు.

పొద్దున్నే కనిపించే మొహాలుకూడా నా మిత్రుణ్ణి కనిపెట్టి ఉంటున్నమాట.

"నువ్వన్నట్టు భగవంతుడున్నాడోయ్, ఈ మాట విన్ను మరిచిపోయి, ఆ దొంగవాణ్ణి కని పెట్టి ఉన్నాడు విచారించకు," అన్నాను నా అమూల్య మిత్రుడితో.